క్లుప్తంగా

నేడు రాజ శ్యామలాదేవి కుంకుమార్చన

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురి రథాల గుడిలో ఆదివారం బ్రాహ్మణ సేవా సంఘం, రాజరాజేశ్వర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజ శ్యామలాదేవి కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి గణపతిపూజ, పుణ్యాహవచనం, గాజులపూజ, గోమాత పూజ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.

వైభవంగా పల్లకిసేవ



పల్లకిసేవలో భక్తులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని అతి పురాతన శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవరకోట ఆలయంలో శనివారం స్వామివారి పల్లకిసేవ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం గోవిందా నామస్మరణంతో మార్మోగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడికి పూజలు

కడెం: మండలంలోని దిల్దార్‌నగర్ గ్రామ అటవీ ప్రాంతంలో గుహలో కొలువుదీరిన పురాతన శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శని వారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి హారతి, అభిషేకం చేసినట్లు అర్చకులు వొద్దిపర్తి వెంకటరమణాచార్యులు తెలిపారు.

అన్నదానం

లోకేశ్వరం: మండల కేంద్రానికి చెందిన వంశీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మాఅమ్మ –నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నందిపేట్‌లో 90 మంది యాచకులు, దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు

భైంసాటౌన్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగురవేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ఆయా కార్యాలయాల్లో ఉదయం 8: 30 గంటలకు జెండా ఆవిష్కరించనున్నారు

ఇన్‌చార్జి ఏపీఓగా జగన్నాథ్



జగన్నాథ్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

నర్సాపూర్(జి): నర్సాపూర్ (జి) మండల ఉపాధిహామీ ఇన్‌చార్జి ఏపీఓగా సీహెచ్.జగన్నాథ్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఈజీఎస్ టీఏ రవీందర్, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఏపీఓగా పని చేసిన సుగుణ ఉద్యోగ విరమణ చేశారు.

వినతిపత్రం అందజేత



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

నిర్మల్‌టౌన్: పట్టణంలోని ఏఎస్‌రెడ్డి కాలనీ కమాన్ వద్ద ఓ హోటల్ పరిసరాలు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సీ వీ ఎస్ రాజుకు ఏ.ఎస్ రెడ్డి కాలనీ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కమాన్ వద్ద హోటల్ సిబ్బంది కుళ్లిన ఆహార పదార్థాలు చుట్టు పక్కల పడేయడంతో.. ఈ రోడ్డు గుండా వచ్చివెళ్లే వారికి ఇబ్బందిగా ఉంటుందన్నారు. హోటల్ చుట్టూ మురికి నీరు ప్రవహిస్తుండటంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెందుతున్నాయని పేర్కొన్నారు. కాలనీవాసులు ఉన్నారు.

పరామర్శ

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో మాజీ మంత్రి ఐకేరెడ్డి పీఏ నాలం శ్రీనివాస్, మదన్‌మోహన్ తల్లి భోజవ్వ శుక్రవారం మృతి చెందారు. కాగా నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతికి కారణాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రాంచందర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అనుముల భాస్కర్, పద్మనాభం, కౌన్సిలర్లు పూదరి రాజేశ్వర్, లక్కాకుల నరహరి, మాజీ కౌన్సిలర్ శ్రీను, శరత్ తదితరులు ఉన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

- వ్యవసాయ భూముల్లో చేతికి తగులుతున్న వైనం
- భయాందోళనలో అన్నదాతలు
- పట్టించుకోని అధికారులు



ఇక్కడ కిందకు వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ తీగలు లక్ష్మణచాంద మండలం పొట్టపెల్లి రైస్‌మిల్లు సమీపంలో ఓ వ్యవసాయ భూమిలోనివి. పంట సాగు సమయంలో అనుకోని ప్రమాదం జరిగితే తమ గతి ఏంటని అన్నదాతలు వాపోతున్నారు.



పై చిత్రంలో ప్రమాదకరంగా కన్పిస్తున్న విద్యుత్ తీగలు లక్ష్మణచాంద మండలం పీచర శివారు వెకుంఠధామం సమీపంలో ఉన్న చేనులోనివి. మూడు వైపులా 11 కేవీ విద్యుత్ తీగలు చేతికందేలా వేలాడుతుండటంతో సాగు చేసుకునేందుకు రైతు ఇబ్బంది పడుతున్నాడు.



ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

లక్ష్మణచాంద: మండలంలోని గ్రామాల్లో రైతులు వానాకాలం సాగు పనులకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే విత్తనాలు విత్తేందుకు కొందరు రైతులు చేన్లలో దుక్కులు దున్నుతున్నారు. కానీ ఆయా గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లో 11 కేవీ విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. మొక్కజొన్న, పసుపు విత్తే సమయంలో వరి నారుమడులు సిద్ధం చేసుకునే క్రమంలో దున్నేందుకు వచ్చే ట్రాక్టర్లకు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలే ప్రమాదం ఉంది. ట్రాక్టర్లకు తీగలు తగులుతాయనే భయంతో కొందరు రైతులు చేన్లలో సాగు పనులు ప్రారంభించలేదు.



పొట్టపెల్లి- పీచర గ్రామాల మధ్య చేతికి అందేలా వేలాడుతున్న తీగలు

విన్నవించినా పట్టించుకునేవారేరి..?

మండలంలోని పొట్టపెల్లి, రాచాపూర్, పీచర, లక్ష్మణచాంద, చామన్‌పెల్లి, చింతల్‌చాంద, మునిపెల్లి గ్రామాల్లో కొన్ని చేన్లలో విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. వాటి మధ్య నూతన విద్యుత్ స్తంభాలు వేసి కిందకు వస్తున్న తీగలను సరి చేయాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో ఏళ్లుగా సమస్యలు ఉండటంతో తమకు ఇబ్బందులు తప్పడం లేదని అన్నదాతలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకర తీగలను సరి చేసి ఇబ్బందులను దూరం చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

చేతికి అందేలా తీగలు..

పీచర శివారులో తమ చేనులో మూడు వైపుల నుంచి వెళ్లే 11 కేవీ విద్యుత్ తీగలు చేతికి అందేలా ఉన్నాయి. దీంతో దుక్కి దున్నే సమయంలో ట్రాక్టర్‌కు తీగలు తగులుతాయని వారు పేర్కొంటున్నారు. అధికారులు వెంటనే తీగలను సరిచేసి తమ ఇబ్బందులను దూరం చేయాలి.

– పోతుగంటి సాయన్న, రైతు, పొట్టపెల్లి

సమస్య పరిష్కరిస్తాం

మండలంలోని ఆయా గ్రామాల్లో తమ సిబ్బంది చేతికి అందేలా ఉన్న తీగలను సరిచేస్తున్నారు. ఎక్కడైనా ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలి. వర్షాలకు ముందే రైతుల చేన్లలో లూజ్ వైర్లను సరి చేసి సాగు సమయంలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటాం.

– మహేశ్, విద్యుత్ ఏఈ

తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి



లోకేశ్వరంలో స్టాక్ రిజిస్టర్ పరిశీలిస్తున్న మౌనిక



సూర్యాపూర్‌లో మాట్లాడుతున్న ఏఈవో ప్రగతి

లోకేశ్వరం: రైతులు విత్తనాలు, పురుగు మందులు కొనేటప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని ఏఈవో కుంట మౌనిక అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్‌ను ఏఈవో పరిశీలించి మాట్లాడారు. లైసెన్సు ఉన్న ఫర్టిలైజర్ దుకాణాల నిర్వాహకులు విధిగా నిబంధనలు పాటించాలన్నారు. దుకాణాల్లో రోజువారీగా నోటీసు బోర్డుపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల ధరల పట్టికలో నమోదు చేయించాలని పేర్కొన్నారు. కాలం చెల్లిన మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. షాపుల యజమానులు ఉన్నారు.

కుంటాల: నకిలీ విత్తనాల కట్టడికి కఠిన చర్యలు చేపడుతున్నట్లు ఏఈవోలు ప్రగతి, గణేశ్ సూచించారు. శనివారం మండలంలోని సూర్యాపూర్, పాతవెంకూర్, కొత్తవెంకూర్ గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు రాజు, అరుణ ఉన్నారు.

భైంసాలో..

భైంసాటౌన్: విత్తన విక్రయదారులు స్టాక్ రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని ఏవో రాంచందర్ నాయక్ సూచించారు. శనివారం పట్టణంలోని గాంధీగంజ్‌లో పలు విత్తన విక్రయ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించవద్దని, కొనుగోలు సమయంలో రశీదుపై లాట్ నంబర్ వేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

దంచుతున్న ఎండలు

- రోహిణికార్తెలో ఉగ్రరూపం దాల్చుతున్న భానుడు
- బయటకు వచ్చేందుకు జంకుతున్న జనం



ఖానాపూర్ తెలంగాణచౌక్‌లో రోడ్డు

నిర్మల్‌ఖిల్లా: రోహిణికార్తెలో రోళ్లు పగులుతాయనే సామెతను నిజం చేస్తూ భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. దీంతో బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. కొన్ని రోజులుగా 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రోహిణి కార్తెలో ఎండలు మరింత ముదిరాయి. జిల్లాలో శుక్రవారం 46డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరగా.. శనివారం 45.5 డిగ్రీలు నమోదవడం గమనార్హం. దీంతో రోజువారి కూలీలు, చిరువ్యాపారులు, ఇతర పనులు చేసుకునే ప్రజానీకం బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ఒకవైపు ఎండలు మండిపోతుండగా.. మరోవైపు రోజంతా వడగాడ్పులు వీస్తున్నాయి. దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తేమ శాతం తగ్గకపోవడంతో ఉక్కపోతతో జనం అవస్థలు పడుతున్నారు.

ప్రమాదకర స్థాయికి ఉష్ణోగ్రతలు..

జిల్లాలో వాతావరణశాఖ గణాంకాల ప్రకారం 40 నుంచి 45 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జిల్లాలోని కడెం పెద్దూరు, భైంసా ప్రాంతాలలో శనివారం కూడా 45 డిగ్రీలు నమోదయ్యాయి. ఎండల నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఖానాపూర్‌లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు

ఖానాపూర్: జూన్ మాసం ప్రారంభమైనప్పటికీ ఎండలు మండుతూనే ఉన్నాయి. అడవులకు నిలయమైన ఖానాపూర్‌లోనూ శనివారం ఎండలు దంచికొట్టాయి. ఉమ్మడి జిల్లాలో మంచిర్యాల జిల్లా భీమారంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 47.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా.. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

మరోవైపు నివాసాల్లో, వ్యాపార సముదాయాల్లో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జనసంచారం లేక ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు పలువురు పచ్చని చెట్ల కింద .. మరికొందరు తాగునీరు, చల్లని పానీయాలతో సేద తీరుతున్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి



దస్తురాబాద్ : దేవునిగూడెంలో భక్తుల పూజలు



మామడ : పొన్కల్ ఆలయంలో స్వామివారు



ఖానాపూర్‌లో మున్సిపల్ చైర్మన్ సత్యం పూజలు



కుంటాల: ఓలాలో హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



భైంసాలోని కమలాపూర్ దక్షిణముఖ హనుమాన్ ఆలయంలో పూజలు

దస్తురాబాద్: మండలంలోని పెర్కపల్లె, దేవునిగూడెం, రేవోజీపేట, మున్యాల, బుట్టాపూర్ గ్రామాల్లో శనివారం పెద్ద హనుమాన్ జయంతి నిర్వహించారు. ఉదయం హనుమాన్ ఆలయాల్లో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి.. ప్రత్యేక పూజలు చేశారు. పలువురు దీక్షాపరులు కొండగట్టుకు తరలివెళ్లారు.

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేశారు. ఖానాపూర్ హనుమాన్ ఆలయంలో మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, పరిమి సురేశ్ పూజలు నిర్వహించారు.

మామడ: మండలంలోని హనుమాన్ ఆలయాల్లో హనుమాన్ జయంతి నిర్వహించారు. పొన్కల్ శ్రీలక్ష్మీవేంకటేశ్వరాలయంలో హనుమంతుడి ఉత్సవ విగ్రహాన్ని పూలతో అలంకరించి అభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు రామచంద్రచార్యులు, పార్థసారథి హనుమాన్ చాలీసా విశిష్టతను భక్తులకు వివరించారు. ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని హనుమాన్ ఆలయాల్లో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. కమలాపూర్ దక్షిణముఖ హనుమాన్ ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఓలాలో హనుమాన్ ఆలయంలో పూజల అనంతరం సుదర్శన్ పటేల్ భక్తులకు అన్నదానం చేశారు. కుంటాల శ్రీకృష్ణ ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు భగవాన్ జోషి, రామానుజ దాస్, గణపతి తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో పనులు పూర్తి చేయండి



భాగాపూర్‌లో పరిశీలిస్తున్న సోలమాన్‌రాజ్

లోకేశ్వరం: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో సోలమాన్ రాజ్ అన్నారు. శనివారం మండలంలోని రాజూర, భాగాపూర్, నగర్ గ్రామాల్లోని పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. నర్సరీలో పిచ్చి మొక్కలను తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

నిర్మల్‌టౌన్: పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రియదర్శినినగర్, బర్కత్‌పుర కాలనీలో డ్రెయినేజీలు, రోడ్లను పరిశీలించారు. పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. త్వరలో కాలనీలో పలు అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. చైర్మన్ వెంట స్థానిక కౌన్సిలర్ ఎర్రవోతు నవనీత–సురేందర్, కాలనీవాసులు ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. గుంతల రోడ్డుతో అవస్థలు



తానూరు: ముధోల్ నుంచి ఎల్వత్ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి గుంతలు తెలియక కింద పడుతున్నట్లు వాహనదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: జగదీశ్, పీఆర్ ఏఈ, ఫోన్: 91211 35623

బడిబాట విజయవంతం చేయండి



కుంటాలలో మాట్లాడుతున్న ఎంఈవో ముత్యం



సోన్: న్యూవెల్మల్‌లో మాట్లాడుతున్న రాజమల్లు



కొరిటికల్‌లో సమావేశంలో అధికారులు

కుంటాల: ఈనెల 3 నుంచి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో ముత్యం పేర్కొన్నారు. శనివారం మండల విద్యావనరుల కేంద్రంలో బడిబాట కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమావేశంలో హెచ్‌ఎం సక్రపు గజేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీవిశారద, పంచాయతీ కార్యదర్శి రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

మామడ: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం బడిబాట కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న వసతులను పోషకులకు వివరించారు. ర్యాలీ నిర్వహించడం, విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం వంటి అంశాలను వివరించాలని అధికారులు పేర్కొన్నారు. పొన్కల్‌లో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు అరవింద్‌కుమార్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

సోన్: మండలవ్యాప్తంగా ఆయా గ్రామపంచాయతీల్లో శనివారం ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా న్యూవెల్మల్, న్యూబొప్పారం గ్రామాల ప్రత్యేకాధికారి రాజమల్లు మాట్లాడారు. ఈనెల 3 నుంచి 19వరకు నిర్వహించే బడిబాటలో ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ప్రవేశాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు విద్యాసాగర్, నర్సారెడ్డి, అబ్దుల్ అలీం, కార్యదర్శులు భూపాల్‌రెడ్డి, లక్ష్మణ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఐకేపీ వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేరాలని ప్రచారం



నగర్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ తుకారాం

లోకేశ్వరం: ప్రైవేటుకు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులు చేరాలని లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తుకారాం అన్నారు. శనివారం మండలంలోని నగర్, రాయపూర్‌కాండ్లీ, లోకేశ్వరం గ్రామాల్లో ఇటీవల పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ కళాశాలలో చేరాలని కోరారు. ఈ విద్యాసంవత్సరం ఇంటర్‌లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని 25 మంది విద్యార్థులకు గాను 18 మందిని జూనియర్ కళాశాలలో చేర్పించినట్లు తెలిపారు. ఆయన వెంట అధ్యాపకులు వినోద్, చిన్నయ్య, వెంకటేశ్వర్లు, విఠల్, నవీన్, శ్రీనివాస్ ఉన్నారు.

కౌంటింగ్ విధుల్లో అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఆర్డీవో కోమల్‌రెడ్డి

భైంసాటౌన్: పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళ కౌంటింగ్ విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో సీహెచ్ కోమల్‌రెడ్డి సూచించారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈనెల 4న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో ఆయా మండలాల తహసీల్దార్లు ఉన్నారు.